## ఫీజులు తగ్గించాలని ఎమ్మెల్యే మల్లారెడ్డికి వినతి



ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసిన పేద విద్యార్థులు,చిత్రంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**రామంతాపూర్,జూలై 1 :** మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీల్లో ఉప్పల్ నియోజకవర్గ పేద విద్యార్థులకు ఫీజులు తగ్గించాలని కోరుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రామంతాపూర్ లక్ష్మీనారాయణ కాలనీకి చెందిన పలువురు విద్యార్థులు మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని కోరారు. వెంటనే స్పందించిన మల్లారెడ్డి ఫీజులు తప్పకుండా తగ్గిస్తామని హామీ ఇచ్చినట్లు బీఆర్ఎస్ నాయకుడు రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణ సజావుగా జరగాలి




ఎల్బీనగర్ కాలనీలో పారిశుధ్య నిర్వాహణపై అవగాన ర్యాలీని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

**మల్కాజిగిరి, జూలై 1:** పారిశుధ్య నిర్వహణ సజావుగా జరగాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. సోమవారం ఎల్బీనగర్ కాలనీలో బస్తీ ప్రణాళికలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని అన్నారు. చెత్తను రోడ్లపైన, నాలాల్లో వేయవద్దని, ఉదయాన్నే కాలనీలకు వచ్చే స్వచ్ఛ ఆటోలో వేయాలని అన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, యాదగిరి, సంతోషమ్మ, వెంకటేష్, బాలమని, గిరి, సరిత జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం పెంపు ప్రతి ఒక్కరి బాధ్యత



ఆలియాబాద్‌లో మొక్కలు నాటుతున్న ఎంపీపీ ఎల్లుబాయిబాబు

**శామీర్‌పేట, జూలై 1:** పచ్చదనం పెంపు ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీపీ దాసరి ఎల్లుబాయిబాబు అన్నారు. మండల పరిధిలోని ఆలియాబాద్, లాల్‌గడీమలక్‌పేటలో సోమవారం హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అశోక్, ఇందిరారాజిరెడ్డి, ఎంపీడీవో మమతాబాయి, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

**మేడ్చల్, జూలై 1:** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నాగలింగేశ్వర స్వామి దేవస్థాన ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నోటు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీ చైర్మన్ చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రతాప రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రాములు, సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి



## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**పీర్జాదిగూడ, జూలై1:** ప్రజావాణిలో అందిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని అధికారులు మేయర్ జక్క వెంకట్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన పాల్గొని వివిధ సమస్యలపై వచ్చిన 24 దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే సహించేదిలేదని అన్నారు. కార్యక్రమంలో ఆర్వో శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ భిక్షపతి, టీపీఓ అలిభాషా, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న మేయర్ జక్క వెంకట్‌రెడ్డి.

**REPLY TO CAUTION NOTICE**

The General Public hereby informed to reply through this Reply Public notice to the Caution notice dt. 28-06-2024 by Mirza Hassan Munawar, Munawar Ali Baig, Mirza Najaf Ali Baig & others, R/o. 3 are R/o. H.No. 8-2-317/M/14, Road No. 14, Banjara Hills, Hyderabad, including the person by name on behalf of Ranga Srinivas Goud S/o. Ranga Rajaram Goud, R/o. Chengicherla Village, Medipally Mandal, and now in Medchal-Malkajgiri District, is totally false and baseless caution notice which was received my client more particularly by name Sri. Dabbikar Bhagirathji S/o. Late Sri. D. Narayanji, R/o. Flat No. 502, Jayabheri Towers, Kothapet, Hyderabad, hence the entire contents of the above referred Caution notice is denied by my client and further my client already initiated legal steps against the persons referred above for causing the Caution Notice in accordance with law and further it is informed to the Public in General my client is holding and having all lawful rights being the Agreement of Sale Holder coupled with the Agreement of Sale-cum-General Power of Attorney from the legal owners/pattadars namely Late Mirza Mukkaram Ali Baig S/o. Late Mirza Behram Ali Baig and after his demise the above said AGPA was executed by all the legal heirs including Smt. Azeeza Begum W/o. Late Mirza Mukkaram Ali Baig is still subsisting an in force, and the several cases including the Writ Petitions which were filed by my client being the Authorized person from the above referred true and lawful owners and coming for final disposal, with malafide intention, the above referred Caution notice was got issued by the persons referred above without holding any lawful entitlement for such acts and deeds, hence my client already initiated appropriate legal proceedings which are available under the law. Hence the Public in General are hereby informed through this reply public notice that the caution notice dt. 28-06-2024 is illegal bogus hence the same need not be considered in any manner and my client is holding all his lawful rights inrespect of the Agricultural lands totally admeasuring Ac. 76-31 Gts, covered in Sy. Nos. 132, 133, 140, 141 and 142, situated at Chengicherla Village, Medipally Mandal, Medchal-Malkajgiri District, T.S. and my client also reserved his right to initiate appropriate legal proceedings against the persons who caused the Caution notice dt. 28-06-2024 in accordance with law.

Sd/- **M. BHEESHMA CHARY,** Advocate
Office: D.No. 3-2-1/2, 1st, Floor, Star Motor Works Buildings, Nimboliadda, Kachiguda, Hyderabad-27, Cell 9441223721, (O): 24740431
Date: 01-07-2024, Place: Hyderabad.

# పాఠశాలల అభివృద్ధికి నిధులు కేటాయించడం హర్షణీయం

**మల్లాపూర్, జూలై 1:** ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులను కేటాయించడం హర్షణీయమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ రాజీవ్‌నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ కంపెనీ ద్వారా సీఎస్ఆర్ నిధులతో మంజూరైన రూ.15 లక్షలతో ప్రహరీ, నీటి పంపు, మూత్రశాలలు, ప్రధాన గేటు అభివృద్ధి పనులను సోమవారం ఆయన కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డి, కంపెనీ జనరల్ మేనేజర్లు కె. శ్రీనివాస్, విశ్వనాథన్, రవితో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేసిన కంపెనీ యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేందర్‌రెడ్డి, నాయకులు జంపాల్‌రెడ్డి, యాదగిరి, వెంకటాచారి, సుధాకర్, భూపతి అశోక్, బాల్‌రాజ్, రాజ్ కుమార్, జైపాల్, పూస రమేశ్, రామకృష్ణ, చక్రవర్తి, నిస్సార్ అహ్మద్ గోరి, భూపాల్‌గౌడ్, వసంతరావు, శేఖర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

## చదువు, క్రీడలకు నిలయం సీఆర్‌పీఎఫ్ పాఠశాల



విద్యార్థులు తయారు చేసిన స్టాల్స్‌ను పరిశీలిస్తున్న డీఐజీపీ అనిల్ మింజ్, ప్రిన్సిపాల్ అపర్ణ

**జవహర్‌నగర్, జూలై 1:** చదువు, క్రీడలకు నిలయంగా సీఆర్‌పీఎఫ్ పాఠశాల నిలుస్తుందని, గత 28ఏండ్లుగా ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్ది ఉత్తమ భవిష్యత్తును అందించిన ఘనత సీఆర్‌పీఎఫ్ పాఠశాలకే దక్కుతుందని డీఐజీపీ అనిల్‌మింజ్ అన్నారు. సోమవారం జవహర్‌నగర్ కార్పొరేషన్ సీఆర్‌పీఎఫ్ పాఠశాల 28వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ అపర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఐజీపీ అనిల్‌మింజ్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో మెలగాలన్నారు. సీఆర్‌పీఎఫ్ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు ప్రతిష్ఠలు తెచ్చిపెడుతున్నారని అన్నారు. అనంతరం బాస్కెట్‌బాల్, టెన్నిస్, కబడ్డీ కోర్టులను ప్రారంభించారు. సీపీపీఎఫ్ పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, ఆశాజిత్‌కుమార్, సెల్‌స్టిన్, నవనీతరాణి, నూర్జహాన్, చంద్రశేఖర్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కూరపాటి రాజశేఖర్, విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి



వినాయకనగర్‌లో స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

**నేరేడ్‌మెట్, జూలై 1:** వినాయకనగర్ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామనికార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలో నెలకొన్న వివిధ సమస్యలను తెలుసుకునేందుకు అధికారులతో కలిసి పర్యటించారు. స్థానికంగా అంతర్గతరోడ్లు, పార్కులు తదితర సమస్యలను ప్రజలు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్ స్పందిస్తూ అంతర్గత రోడ్లు, పార్కుల అభివృద్ధి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### నిధులను కేటాయించాలని వినతి

వినాయకనగర్ డివిజన్ అభివృద్ధికి నిధులను కేటాయించాలని స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి సోమవారం జోనల్ కమిషనర్ రవికుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వినాయకనగర్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను జోనల్ కమిషనర్ రవికుమార్‌కు వివరించారు. సానుకూలంగా స్పందించి వెంటనే నిధులను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేటర్‌తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి




కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న స్థానికులు

**మేడ్చల్, జూలై 1:** నాగారం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్య తీసుకోవాలని కోరుతూ నాగారానికి చెందిన కేఎస్ రెడ్డి, జయమోహన్ రెడ్డి ప్రజావాణిలో కమిషనర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. సర్వే నెంబరు 308/1లోని ప్రధాన రహదారిలో ఉన్న ప్లాట్‌లో నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య కేటగిరిలోని స్థలానికి గృహ నిర్మాణ అనుమతులు పొంది, వాణిజ్య అవసరాలకు షెడ్, షెటర్లు నిర్మించారని తెలిపారు. అలాగే ఆ పక్కనే ఉన్న స్థలంలో అక్రమ నిర్మాణానికి పిల్లర్లు నిర్మించారని తెలిపారు. ఈ విషయమై గతంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ఇప్పటి వరకు ఎలాంటి చర్య తీసుకోలేదని, ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేస్తాం

**రామంతాపూర్,జూలై 1:** చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తామని కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తెలిపారు. సోమవారం బదిలీపై చిలుకానగర్ పాఠశాలకు వచ్చిన ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, టీచర్లు వార్డు కార్యాలయంలో కార్పొరేటర్‌ను కలిశారు. పాఠశాల అభివృద్ధి తన వంతు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్, జంగారెడ్డి, పాండురంగారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్‌ను కలిసిన ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి,ఉపాధ్యాయులు

## చిన్న చెరువు వద్ద టాయిలెట్ బాక్స్‌ను తొలగించండి




చిన్న చెరువు వద్ద టాయిలెట్ బాక్సును తొలగించాలని డీసీకి వినతి పత్రం ఇస్తున్న స్థానికులు

**రామంతాపూర్,జూలై 1:** రామంతాపూర్ చిన్నచెరువు వద్ద నిరుపయోగంగా ఉన్న స్వచ్ఛటాయిలెట్ బాక్స్‌ను వెంటనే తొలగించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మహేందర్ ముదిరాజ్ సోమవారం ప్రజావాణిలో ఉప్పల్ డీసీకి వినతి పత్రం ఇచ్చారు. మూత్ర విసర్జన చేస్తుండడం వల్ల దుర్వాసన వెదజల్లుతుందన్నారు. స్పందించిన డీసీ బాక్స్ టాయిలెట్ తొలగించాలని సంబంధిత అధికారికి ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు బి. నర్సింహ,కె. లక్ష్మణ్,రవి,సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఈసీకి సీఎస్ఐ పురస్కారాలు



అవార్డును అందుకున్న కళాశాల డైరెక్టర్ మోహన్‌బాబు

**మేడ్చల్, జూలై 1:** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలకు కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా పలు పురస్కారాలను అందజేశారు. తెలుగు విశ్వ విద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారాలను సీఎస్ఐ అందజేసింది. కళాశాల డైరెక్టర్ మోహన్‌కు బెస్ట్ డైరెక్టర్‌గా, బెస్ట్ ఔట్ స్టాండింగ్ వలంటీర్‌గా పర్యావుల దినేష్‌కుమార్, టెక్నికల్ యాక్టివిస్ట్ స్టూడెంట్ బ్రాంచ్ సీఎస్ఈ డిపార్ట్‌మెంట్ విభాగానికి అవార్డు, బెస్ట్ ప్రజెంటేషన్ అవార్డులు నల్లమోతు కవిత, హేమలతకు, డాక్టర్ సుజిత్, సిరిమిళ్ల చందనకు లభించాయి. తెలుగు విశ్వ విద్యాలయం ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్య అవార్డులను అందజేశారు. అవార్డులు అందుకున్న అధ్యాపకులను కళాశాల చైర్మన్ జక్కుల నర్సింహ రెడ్డి, కార్యదర్శి జక్కుల త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, ప్రిన్సిపాల్ లోకనాథం, డీన్ శ్రీలక్ష్మి, హెచ్‌వోడీ పురుషోత్తం ప్రత్యేకంగా అభినందించారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి

**చర్లపల్లి, జూలై 1:** డివిజన్ పరిధిలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని డీసీ కాలనీ, డాక్టర్స్ కాలనీ, లక్ష్మీనగర్ తదితర ప్రాంతాలలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిశీలించి కాలనీ వాసులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. డీసీ కాలనీ, డాక్టర్స్ కాలనీ, లక్ష్మీనగర్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు నిధులు కేటాయించి పనులు చేపట్టి పూర్తి చేశామని ఆమె తెలిపారు. డివిజన్‌లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొడిగె ప్రభుగౌడ్, కాలనీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, సంతోష్‌రెడ్డి, నర్సింహ్మాగౌడ్, కుమార్, రాజేశ్, రాజు పాల్గొన్నారు.

### ఖాతాదారులకు మెరుగైన సేవలు



ఖాతాదారులకు అవగాహన కల్పిస్తున్న బ్యాంక్ మేనేజర్ సాయిలత

**మల్కాజిగిరి, జూలై 1:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెస్ట్ మల్కాజిగిరి శాఖ ద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని బ్యాంక్ మేనేజర్ సాయిలత అన్నారు. సోమవారం ఎస్‌బీఐ బ్యాంక్ 69వ ఫార్మేషన్ డే సందర్భంగా కేక్‌కట్‌శారు. అనంతరం ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కిరణ్‌మై, దివ్య, శ్రీకాంత్, పత్రో, నవీన్, ఖాతాదారులు ఏవీ స్వామి, నూర్, గంగాధర్, విజయప్రసాద్ రెడ్డి, కనకతారా, రాజేశ్వరి, శంకర్ రావు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అతిసార నిర్మూలనకు పరిశుభ్రతకే కీలకం

**మల్లాపూర్, జూలై 1:** అతిసార నిర్మూలనకు పరిశుభ్రత, నాణ్యమైన నీటి సరఫరానే కీలకమని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మల్లాపూర్ డివిజన్ సూర్యనగర్‌కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన అతి సార వ్యాధి నిర్మూలన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి సార వ్యాధిని పూర్తిగా అరి కట్టడానికి వైద్య నీటి సరఫరా, కార్పొరేషన్ తదితర శాఖల సమన్వయం ఎంతో అవసరమన్నారు. ఈ సందర్భంగా ఒక్కొక్క శాఖ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్ మాధవి సూచనలిచ్చారు. అతి సార వ్యాధి అరికట్టేందుకు ఈనెల 1వ తేదీ నుంచి ఆగస్టు 31వ తేదీ అవగాహన కార్యక్రమాలతో పాటు మందులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, ఆశవర్కర్లు, నాయకులు పద్మారెడ్డి, ప్రవీణ్, ప్రభాకర్‌రెడ్డి, ఉస్మాన్, రఘు, తదితరులు పాల్గొన్నారు.



అతిసార వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి


## గ్రామీణ బ్యాంక్ సేవలు విస్తరిస్తాం..

**మల్కాజిగిరి, జూలై 1:** తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలను విస్తరిస్తామని చైర్మన్ శోభరాణి అన్నారు. సోమవారం అల్వాల్ సర్కిల్ కానాజీగూడ స్వర్ణధామ్ నగర్‌లో నూతన బ్యాంచ్‌ను చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఓ హైదరాబాద్-2 రీజనల్ మేనేజర్ వెంకట్ రామ్ రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ సాయన్న, భారతి, లక్ష్మణ్, వెంకటస్వామి, నాగేశ్వర్, నిషాంత్ రెడ్డి, సురేష్, షిలా, ఉమారాణి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




కానాజీగూడలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌ను ప్రారంభిస్తున్న చైర్మన్ శోభరాణి


# వైద్యుల సేవలు మరువలేనివి..



ఘట్‌కేసర్ ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ కోట్యానాయక్‌ను సన్మానిస్తున్న టీటీడీపీ మండలాధ్యక్షుడు సంజీవగౌడ్



డాక్టర్ రమేశ్‌ను శాలువాతో సన్మానిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్.



కేక కట్ చేసే కార్యక్రమంలో పాల్గొన్న సీఎంఆర్ చైర్మన్ గోపాల్ రెడ్డి, వైద్యులు

**మేడ్చల్, జూలై 1:** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ హాస్పిటల్‌లో సోమవారం వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థులకు కంటి పరీక్షలతో పాటు సాధారణ పరీక్షలు నిర్వహించారు. అంతకు ముందు సీఎంఆర్ చైర్మన్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు కాపాడే వైద్యులు నారాయణుడితో సమానమన్నారు. వైద్య వృత్తిలోకి రావడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ కార్యదర్శి వసంతలత, డీన్ డాక్టర్ వెంకటరమణ, సూపరింటెండెంట్ మురళీమోహన్ రెడ్డి, పీఆర్‌వో దుర్గాప్రసాద్ రెడ్డి, ఏవో సురేష్ పాల్గొన్నారు.

● **ఘట్‌కేసర్:** ప్రభుత్వ దవాఖానల్లో పేదలకు సేవలు అందించడంలో వైద్యులు చేస్తున్న కృషి మరువలేనిదని టీటీడీపీ మండల అధ్యక్షుడు వేముల సంజీవ గౌడ్ అన్నారు. సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా ఘట్‌కేసర్ ప్రభుత్వ దవాఖానలలోని వైద్యులను ఆయన శాలువా కప్పి సన్మానించారు.

● **రామంతాపూర్:** డాక్టర్స్ డే పురస్కరించుకొని రాఘవేంద్ర నగర్‌లో ఎన్నో రోజులుగా రోగులకు సేవలందిస్తున్న డాక్టర్ రమేశ్‌ను సోమవారం నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఆయనను ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలోరాంబాబు, సంజన్నచారి, అశోక్‌ఏలియా,ప్రకాష్,ప్రీతిరెడ్డి పాల్గొన్నారు.

## పీఏసీఎస్‌లో పంట రుణాలు

**మేడ్చల్, జూలై 1 :** కీసర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నుంచి రైతులకు వానాకాలం పంటల కోసం రుణాలు మంజూరు చేయనున్నట్టు పీఏసీఎస్ అధ్యక్షుడు రామిడి ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. స్వల్ప కాలిక రుణాలు మంజూరు చేస్తున్నామని, కావాల్సిన రైతులు కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు. వివరాలకు 9010200345, 8885073400 నెంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

## నూతన కమిటీ ఎన్నిక



సాయిబాబా ఆలయానికి ఎన్నికైన నూతన సాయిభక్త కమిటీ ప్రతినిధులు

**కాప్రా, జూలై 1:** కాప్రాడివిజన్ సాయిబాబానగర్‌లోని సాయిబాబా ఆలయానికి నూతన సాయిభక్త కమిటీ(రి.నం.372/2009)ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ ముఖ్య సలహాదారులుగా ఏ.వినోద్, మచ్చ శ్రీకాంత్‌గౌడ్, సలహాదారులుగా రోశయ్య, ఆనంద్‌యాదవ్, మచెందర్‌రెడ్డిలు ఎన్నిక కాగా, కమిటీ నూతన అధ్యక్షులుగా సోమ్‌నాథ్, ప్రధాన కార్యదర్శిగా మార్కండేయులు, కోశాధికారిగా పి.శ్రీనివాస్‌రావులను ఎన్నుకున్నట్లు ప్రతినిధులు తెలిపారు.

## పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు చర్యలు



అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

**ఘట్‌కేసర్,జూలై1:** పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ బి.కొండల్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎంపీ నిధులు రూ.13లక్షలతో మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్యానాయక్,కౌన్సిలర్ రాజశేఖర్,హెచ్ఎం ఉమ్లానాయక్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి సహకారం అందిస్తా..

**బాలానగర్, జూలై 1:** హనుమాన్ ఆలయాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని ప్రభాకర్‌రెడ్డినగర్‌లో నిర్మించదలచిన హనుమాన్ ఆలయానికి స్లాబ్ ఖర్చులు ఇవ్వాలని కార్పొరేటర్‌ను స్థాని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. స్పందించిన ఆయన స్లాబ్ ఖర్చు పూర్తిగా తాను వెచ్చిస్తానని బస్తీ వాసులకు హామీ ఇచ్చి పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సాగర్, రాంరెడ్డి, దత్తు, విష ఉన్నారు.

**IN THE COURT OF THE HON'BLE I Addl DISTRICT JUDGE cum MSJ, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT :: MALKAJGIRI**
**O S. NO. 113 OF 2023**

Between:-
GUNDLAPALLI LAKSHMI KUMARI & 3 OTHERS ...PETITIONERS/PLAINTIFFS
AND
ALL CONCERNED & 2 OTHERS ... RESPONDENTS

The General Public are hereby informed that Petitioners filed above case before this Hon'ble court to declare the petitioners/plaintiffs no.1 to no.4 as legal heirs of the Late. **GUNDLAPALLI MASTANAIAH** for the suit schedule A, B, C AND D immovable properties. In case anybody has got any objections or any claims of whatsoever nature over the Petition schedule properties, they may hereby directed to appear either in person or through advocate on the said date i.e. **16-07-2024 at 10:30 A.M** before the above Hon'ble court, failing which the matter will be decided basing on the documents available on record.

**PETITION SCHEDULE PROPERTIES**
All that part and parcel of PETITION SCHEDULE A, B, C AND D PROPERTIES

**PETITION SCHEDULE "A" PROPERTY**
A residential Plot Vide plot no. part of 314 and 313, in Survey. No. 296 and 297, admeasuring 320 Sq. Yards or 269 Sq. Mtrs, situated at Neredmet Village, Malkajgiri G.P, R.R District (Old) MEDCHAL-MALKAJGIRI DIST(new) and bounded by: NORTH: PLOT No.301 AND 302, SOUTH: 25" wide Road, EAST: Plot No. part of 313, WEST: Plot No. part of 314

**PETITION SCHEDULE "B" PROPERTY**
A residential Plot Vide plot no. 312 part and 313 part, in Survey. No. 296 and 297, admeasuring 320 Sq. Yards or 269 Sq. Mtrs, situated at Neredmet Village, MALKAJGIRI G.P, R.R District (Old) MEDCHAL-MALKAJGIRI DIST(new), and bounded by: NORTH: PLOT No.302 and 303, SOUTH: 25" wide Road, EAST: part of plot no 312, WEST: part of plot no.313

**PETITION SCHEDULE "C" PROPERTY**
A residential Plot Vide plot no. 22, in Survey. No. 2/4, admeasuring 368 Sq. Yards or 307.64 Sq. Mtrs, situated at Pocharam Village, Ghatkesar Mandal, R.R District(Old) medchal-malkajgiri Dist(new), and bounded by: NORTH: PLOT No.23, SOUTH: PLOT No.21, EAST: 40" wide Road, WEST: neighbours land

**PETITION SCHEDULE "D" PROPERTY**
A residential Plot Vide plot no. 22, in Survey. No. 34, admeasuring 266.66 Sq. Yards or 223 Sq. Mtrs, situated at Pocharam Village, Ghatkesar Mandal, R.R District (Old) Medchal-Malkajgiri Dist(new), and bounded by: NORTH: 30" wide Road, SOUTH: PLOT No.18, EAST: Plot No.23, WEST: Plot No.21

Sd/-
**C.NAGARAMANJULU (TS/2286/2012)**
**R.SUMANTH (TS/2346/2012)**
**Advocates**
OFF: 7-134/29, Sri SaiKrishna Colony, Near Balaji Function Hall, Patel Nagar, Malkajgiri, Medchal -Malkajgiri, Hyderabad. Pin-code: 500047
Cell No. 9949018162.